Test Paper : **II**

Test Subject : **ECONOMICS**

Test Subject Code : **A-05-02**

Test Booklet Serial No. : ____________________

OMR Sheet No. : ______________________________

Hall Ticket No. | | | | | | | | | |

(Figures as per admission card)

**Name & Signature of Invigilator**

Name : ______________________________ Signature : ______________________________

**Paper : II**

**Subject : ECONOMICS**

Time : 1 Hour 15 Minutes | Maximum Marks : 100

Number of Pages in this Booklet : **24** | Number of Questions in this Booklet : **50**

### Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of fifty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested to open the booklet and compulsorily examine it as below :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.

   **Example** : (A) (B) ● (D)

   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. You have to return the test question booklet and OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the Examination Hall.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

### అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము యాభై బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో **ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.**
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.

   **ఉదాహరణ :** (A) (B) ● (D)

   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. పరీక్ష పూర్తయిన తర్వాత మీ ప్రశ్నపత్రాన్ని మరియు OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్షపర్యవేక్షకుడికి ఇవ్వాలి. వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

## ECONOMICS

## ఆర్థికశాస్త్రము

## Paper – II

## పేపర్ – II

1. The revealed preference theory is based on the assumption of
   (A) Strong ordering
   (B) Weak ordering
   (C) Negative income elasticity
   (D) Cardinal utility analysis

2. The kinked demand curve model of Paul Sweezy explains
   (A) Price rigidity in Duopoly
   (B) Price rigidity in Oligopoly
   (C) Price determination in Duopoly
   (D) Quantity determination in Duopoly

3. The psychological law of consumption is given by
   (A) A. C. Pigou
   (B) Milton Friedman
   (C) J. Tobin
   (D) J. M. Keynes

4. High-powered money is also called as
   (A) base money
   (B) narrow money
   (C) broad money
   (D) plastic money

1. ప్రాధాన్యతా ప్రకటనా సిద్ధాంతము ఏ ప్రమేయము ఆధారముగా ప్రతిపాదింపబడినది
   (A) బలమైన ప్రకటన
   (B) బలహీన ప్రకటన
   (C) ఋణాత్మక ఆదాయ వ్యాకోచము
   (D) కార్డినల్ ప్రయోజన విశ్లేషణ

2. పాల్‌స్వీజీ ప్రతిపాదించిన కిన్‌కీ డిమాండ్ రేఖ దేనిని వివరించును
   (A) ద్వంద్వి స్వామ్యములో ధర ధృడత్వము
   (B) పరిమిత స్వామ్యములో ధర ధృడత్వము
   (C) ద్వంద్వ స్వామ్యములో ధర నిర్ణయము
   (D) ద్వంద్వ స్వామ్యములో పరిమాణ నిర్ణయము

3. మనస్తత్వ వినియోగ సూత్రాన్ని ప్రతిపాదించిన వారు.
   (A) ఎ.సి. పిగూ
   (B) మిల్టన్ ఫ్రీడ్‌మన్
   (C) జె. టాబిన్
   (D) జె.ఎమ్. కీన్స్

4. అధికశక్తివంతమైన ద్రవ్యాన్ని దిగువ వానిలో దేన్నిగా పరిగణిస్తారు
   (A) ఆధారిత ద్రవ్యము
   (B) సంకుచిత ద్రవ్యము
   (C) విశాల ద్రవ్యము
   (D) ప్లాస్టిక్ ద్రవ్యము

5. Knife-edge problem arises in

(A) Solow Model

(B) Kaldor Model

(C) Joan Robinson Model

(D) Harrod-Domar Model

6. India's Second Five Year Plan was based on

(A) Harrod-Domar Model

(B) Mahalanobi's Model

(C) Joan Robinson's Model

(D) Kaldor's Model

7. Primary deficit is

(A) Fiscal deficit – relending by the Government

(B) Revenue expenditure – revenue receipts

(C) Fiscal deficit – interest payments

(D) Total expenditure – total receipts

8. Adjustment under gold-standard is carried out by

(A) flexible exchange rate

(B) exchange controls

(C) variation in national income

(D) price specie flow mechanism

9. The average annual growth of agriculture during the Eleventh Five Year Plan period was

(A) 4 percent

(B) 3.3 percent

(C) 2.5 percent

(D) 4.5 percent

5. నైఫ్–ఎడ్జ్ సమస్య ఏ నమూనాలో ఉత్పన్నమగును

(A) సోలో నమూనా

(B) కెల్డోర్ నమూనా

(C) జోన్ రాబిన్సన్ నమూనా

(D) హారడ్– డోమర్ నమూనా

6. భారతదేశ రెండవ పంచవర్ష ప్రణాళిక ఈ నమూనా ఆధారంగా రూపొందింపబడినది

(A) హారడ్ – డోమర్ నమూనా

(B) మహలనోబిస్ నమూనా

(C) జోన్ రాబిన్సన్ నమూనా

(D) కాల్డార్ నమూనా

7. ప్రాథమిక లోటు అనగా

(A) కోశ లోటు – ప్రభుత్వముచే పునర్‌ఋణాలు

(B) వ్యయము – రెవెన్యూ రాబడులు

(C) కోశ లోటు – వడ్డీ చెల్లింపులు

(D) మొత్తము వ్యయము – మొత్తము రాబడులు

8. స్వర్ణ ప్రమాణ వ్యవస్థ నందు సర్దుబాటు దిగువ వానిలో దేని ద్వారా జరుగును

(A) అస్థిర మారకపు రేటు

(B) వినిమయ నియంత్రణాలు

(C) జాతీయాదాయములో మార్పులు

(D) ధర ప్రవాహక యంత్రాంగము

9. 11 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసాయరంగం సాధించిన సాలుసరి సగటు వృద్ధి రేటు

(A) 4 శాతము

(B) 3.3 శాతము

(C) 2.5 శాతము

(D) 4.5 శాతము

10. The relationship between arithmetic mean (m), geometric mean (g) and harmonic mean (h) is

(A) $g = \frac{mh}{m+h}$

(B) $g = \sqrt{mh}$

(C) $g = \frac{m+h}{2}$

(D) None of the above

**Note** : Choose the correct combination according to codes :

11. Which of the following factors are responsible for changes in demand ?

I. Changes in consumer taste

II. Changes in real income

III. Changes in distribution of income

IV. Changes in the rates of taxation

**Code** :

(A) I and II only

(B) II and III only

(C) I, II and IV only

(D) I, II, III and IV

10. అంక మధ్యమము (m), గుణమధ్యమము మరియు హర మధ్యమముల మధ్యగల సంబంధము

(A) $g = \frac{mh}{m+h}$

(B) $g = \sqrt{mh}$

(C) $g = \frac{m+h}{2}$

(D) పైవేవీ కాదు

11. దిగువ పేర్కొనిన అంశాలలో ఏ అంశాలు డిమాండులో మార్పులు తీసుకు వస్తాయి

I. వినియోగదారుని అభిరుచులలో మార్పులు

II. నిజ ఆదాయములో మార్పులు

III. ఆదాయ పంపిణీలో సంభవించే మార్పులు

IV. పన్ను రేట్లలో వచ్చే మార్పులు

కోడ్ :

(A) I మరియు II మాత్రమే

(B) II మరియు III మాత్రమే

(C) I, II మరియు IV మాత్రమే

(D) I, II, III మరియు IV

12. Which of the following are correct ?

I. TC = TFC + TVC

II. $MC = \frac{\Delta TC}{\Delta Q}$

III. ATC = AVC + AFC

IV. $AFC = \frac{TC}{Q}$

**Code** :


(A) I and IV are correct

(B) II and IV are correct

(C) I, II and III are correct

(D) I, II, III and IV are correct

13. In the following diagram, c = f(y) indicates




I. APC = MPC

II. Long run relationship

III. Proportional relationship

**Code** :

(A) I and III only are correct

(B) I only is correct

(C) II and III are correct

(D) I, II and III are correct

12. దిగువ వానిలో ఏవి సరియైనవి ?

I. TC = TFC + TVC

II. $MC = \frac{\Delta TC}{\Delta Q}$

III. ATC = AVC + AFC

IV. $AFC = \frac{TC}{Q}$

కోడ్ :


(A) I మరియు IV సరైనవి

(B) II మరియు IV సరైనవి

(C) I, II మరియు III సరైనవి

(D) I, II, III మరియు IV సరైనవి

13. దిగువ ఇవ్వబడిన పటములో, c = f(y) సూచించినదేమనగా




I. APC = MPC

II. దీర్ఘకాలిక సంబంధము

III. అనుపాత సంబంధము

కోడ్ :

(A) I మరియు III మాత్రమే సరియైనవి

(B) I మాత్రమే సరియైనది

(C) II మరియు III సరియైనవి

(D) I, II మరియు III సరియైనవి

**14.** According to classical theory, an increase in money supply leads to proportionate

I. Decrease in price level

II. Increase in price level

III. Fall in the value of money

IV. Rise in the value of money

**Codes** :

(A) In I and IV

(B) In II and III

(C) In II and IV

(D) In I and III

**15.** The theory of balanced growth was developed by

I. Rosenstein Rodan

II. Ragnar Nurskse

III. Hirschman

IV. Leibenstein

**Codes** :

(A) I and IV

(B) II and III

(C) I and II

(D) II and IV

**16.** Which of the following are pure public goods ?

I. Defence

II. Roads

III. Street lights

IV. Education

**Codes** :

(A) I, II and III (B) I and II

(C) I and III (D) I, II, III and IV

**14.** సాంప్రదాయ సిద్ధాంతం ప్రకారం ద్రవ్య సరఫరాలో పెరుగుదల వలన దిగువ వానిలో దేనిలో అనుపాత మార్పు వచ్చును

I. ధరల స్థాయిలో తగ్గుదల

II. ధరల స్థాయిలో పెరుగుదల

III. ద్రవ్య విలువలో తగ్గుదల

IV. ద్రవ్య విలువలో పెరగుదల

**కోడ్స్ :**

(A) I మరియు IV

(B) II మరియు III

(C) II మరియు IV

(D) I మరియు III

**15.** సంతులిత వృద్ధి సిద్ధాంతమును అభివృద్ధి పరిచినది

I. రోసెన్‌స్టెన్ రోడాన్ II. రగ్నార్ నర్క్సె

III. హెర్క్‌మన్ IV. లైబెన్‌స్టెన్

**కోడ్స్ :**

(A) I మరియు IV (B) II మరియు III

(C) I మరియు II (D) II మరియు IV

**16.** దిగువ వానిలో ఏవి సంపూర్ణమైన పబ్లిక్ వస్తువులు

I. రక్షణ II. రోడ్లు

III. వీధి దీపాలు IV. విద్య

కోడ్స్ :

(A) I, II మరియు III (B) I మరియు II

(C) I మరియు III (D) I, II, III మరియు IV

**17.** Two of the following economists argued that international trade is detrimental to the industrialisation of developing countries

I. Haberler

II. Ricardo

III. Myrdal

IV. Prebisch

**Codes** :

(A) I and II (B) I and III

(C) II and IV (D) III and IV

**18.** The reasons for fast growth of public expenditure in India in recent years are

I. Urbanisation

II. Interest payments

III. Subsidies

IV. Defence expenditure

**Codes** :

(A) I, II and III only

(B) I, II and IV only

(C) II, III and IV only

(D) I, II, III and IV

**19.** The two regression lines will coincide when

I. $r = 0$

II. $r = +1$

III. $r = -1$

IV. $r > 0$

**Codes** :

(A) II and IV are correct

(B) II and III are correct

(C) I and II are correct

(D) I and IV are correct

**17.** దిగువ పేర్కొనిన వారిలో ఇద్దరు అర్థశాస్త్రవేత్తలు అభివృద్ధి చెందుతున్న దేశాల పారిశ్రామికీకరణను అంతర్జాతీయ వాణిజ్యం వినాశహేతువు కాబడుతుందని తెలిపిన వారు

I. హాబర్లర్ II. రికార్డో

III. మిర్దాల్ IV. ప్రెబిష్

కోడ్స్ :

(A) I మరియు II (B) I మరియు III

(C) II మరియు IV (D) III మరియు IV

**18.** ఇటీవలికాలంలో భారతదేశంలో ప్రభుత్వ వ్యయము అత్యధికంగా పెరుగుటకు కారణాలు

I. పట్టణీకరణ II. వడ్డీ చెల్లింపులు

III. సబ్సిడీలు IV. రక్షణ వ్యయము

కోడ్స్ :

(A) I, II మరియు III మాత్రమే

(B) I, II మరియు IV మాత్రమే

(C) II, III మరియు IV మాత్రమే

(D) I, II, III మరియు IV

**19.** రెండు ప్రతిగమణ రేఖలు ఎప్పుడు విలీనమగును

I. $r = 0$ II. $r = +1$

III. $r = -1$ IV. $r > 0$

కోడ్స్ :

(A) II మరియు IV సరియైనవి

(B) II మరియు III సరియైనవి

(C) I మరియు II సరియైనవి

(D) I మరియు IV సరియైనవి

**Note :** The following questions consist of two statements : One labelled as the 'Assertion' (A) and the other as 'Reason' (R). You are to examine these two statements carefully and select the answers to these items using the codes given below :

**20. Assertion (A)** : Indifference curves are convex to the origin.

**Reason (R)** : The marginal rate of substitution of X for Y ($MRS_{XY}$) is diminishing.

**Codes** :

(A) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are true and (R) is not the correct explanation of (A)

(C) (A) is true but (R) is false

(D) Both (A) and (R) are false

**21. Assertion (A)** : In monopolistic competition, a firm earns only normal profit in the long run.

**Reason (R)** : A firm in monopolistic competition produces a commodity which has no close substitutes.

**Codes** :

(A) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)

(C) (A) is true, but (R) is false

(D) (A) is false, but (R) is true

నోట్: క్రింది ప్రశ్నలు రెండు ప్రతిపాదనలను కలిగియున్నవి : ఒక దానిని ప్రతిపాదన (A) మరియు మరొక దానిని హేతువు (R) గా గుర్తించడమైనది. మీరు ఈ ప్రతి పాదనలను పరిశీలించి క్రింది కోడ్స్‌ను ఉపయోగించి జవాబులను ఎంపిక చేయుము.

**20. ప్రతిపాదన (A)** : ఉదాసీన వక్రరేఖలు మూలబిందువుకు కుంభాకారముగా ఉండును

**హేతువు (R)** : ఉపాంత ప్రతిస్థాపన రేటు X ,Yల మధ్య ($MRS_{XY}$) క్షీణించును

కోడ్స్ :

(A) (A) మరియు (R) రెండూ సరియైనవే మరియు (R), (A) కు సరియైన వివరణగా చెప్పవచ్చును

(B) (A) మరియు (R) లు రెండూ సరియైనవే కాని (R), (A) కు సరియైన వివరణకాదు

(C) (A) సరైనదే కాని (R) సరికాదు

(D) (A) మరియు (R) రెండూ కూడా సరైనవి కావు

**21. ప్రతిపాదన (A)** : ఏకస్వామ్య పోటీ మార్కెట్‌నందు ఒక సంస్థ దీర్ఘకాలములో సామాన్య లాభాలను మాత్రమే పొందును.

**హేతువు (R)** : ఎందువలననగా ఏకస్వామ్య పోటీ మార్కెట్‌లో ఒక సంస్థ సమీప ప్రత్యామ్నాయములేని వస్తువులను ఉత్పత్తిచేయును

కోడ్స్ :

(A) (A), (R) రెండూ సరియైనవే అంతే కాక (R), (A) కు సరైన వివరణ అయి ఉన్నది

(B) (A),(R) రెండూ సరైనవే కాని (R), (A) కు సరైన వివరణ కాదు

(C) (A) సరైనదే కానీ (R) సమర్థనీయము కాదు

(D) (A) తప్పైనది కాని (R) సరైనది

22. **Assertion (A)** : Life Cycle Hypothesis attempts to reconcile the short-run and the long run consumption functions.

**Reason (R)** : Short-run consumption function implies that APC declines as income increases.

**Codes** :

(A) (A) is true but (R) is false

(B) Both (A) and (R) are false

(C) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)

(D) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)

23. **Assertion (A)** : Solow model of growth predicts steady state growth.

**Reason (R)** : Saving – investment equality is assumed in the model.

**Codes** :

(A) Both (A) and (R) are true

(B) (A) is false but (R) is true

(C) (A) is true but (R) is false

(D) Both (A) and (R) are false

22. ప్రతిపాదన **(A)** : జీవనచక్ర పరికల్పన సూత్రము స్వల్ప కాల మరియు దీర్ఘకాల వినియోగ ఫలములను అనుసంధానము చేయుటకు ప్రయత్నించినది

ప్రమేయము **(R)** : ఆదాయము పెరుగుతున్నప్పుడు సగటు వినియోగ ప్రవృత్తి తగ్గుటను స్వల్పకాల వినియోగ ఫలము తెలుపును.

కోడ్స్ :

(A) (A), సరైనది కానీ (R) సరైనది కాదు

(B) (A),(R) రెండూ సరైనవి కావు

(C) (A), (R) రెండూ సరైనవే కాని (R), (A)కు సరైన వివరణ కాదు

(D) (A), (R) రెండూ సరైనవే మరియు (R), (A) కు సరైన వివరణ అయివున్నది

23. ప్రతిపాదన **(A)** : సోలో వృద్ధి నమూనా నిలకడ స్థితిలో కూడిన వృద్ధిని అంచనా వేసినది

హేతువు **(R)** : పొదుపు – పెట్టుబడి సమానతా ప్రమేయము ఆధారముగా రూపొందినది

కోడ్స్ :

(A) (A), (R) లు రెండూ సరియైనవే

(B) (A) సరైనది కాదు కానీ (R) సరైనది

(C) (A) సరైనదే కానీ (R) సరైనది కాదు

(D) (A), (R) లు రెండూ సరైనవి కావు

24. **Assertion (A)** : According to Ursula K. Hicks, direct taxes are superior to indirect taxes.

**Reason (R)** : The allocative effects of direct taxes are superior compared to that of indirect taxes.

**Codes** :

(A) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)

(B) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)

(C) (A) is false and (R) is true

(D) Both (A) and (R) are false

25. **Assertion (A)** : Factor price equalisation theorem deals with the effects of trade on factor prices.

**Reason (R)** : Trade in goods has no effect on factor prices.

**Codes** :

(A) Both (A) and (R) are true and (R) is the correct explanation for (A)

(B) Both (A) and (R) are true but (R) is not the correct explanation for (A)

(C) (A) is true but (R) is false

(D) (A) is false but (R) is true

24. ప్రతిపాదన **(A)** : అర్సులా హిక్స్ ప్రకారము ప్రత్యక్ష పన్నులు పరోక్ష పన్నుల కన్నా సమోన్నతమైనవి

హేతువు **(R)** : ప్రత్యక్ష పన్నుల యొక్క కేటాయింపు ప్రభావాలు పరోక్ష పన్నుల కేటాయింపు ప్రభావాల కన్నా సమోన్నతముగా కలవు

కోడ్స్ :

(A) (A),(R) రెండూ సరియైనవే కానీ (R), (A) కు సరైన వివరణ ఇవ్వలేకున్నది

(B) (A), (R) రెండూ సరియైనవే మరియు (R), (A) కు సంపూర్ణ వివరణ ఇచ్చుచున్నది

(C) (A) సరైనది కాదు, (R) సరైనది

(D) (A), (R) రెండూ కూడా సరైనవి కావు

25. ఉద్ఘాటన **(A)** : ఉత్పత్తి కారకాల ధరల సమానతా సిద్ధాంతము ఉత్పత్తి కారకాల ధరలపై వర్తక ప్రభావాలను వివరించును

కారణము **(R)** : ఉత్పత్తి కారకాల ధరల పై వర్తక ప్రభావము ఉండదు

కోడ్స్ :

(A) (A), (R) రెండూ సరైనవే (A) కు R సరైన వివరణ

(B) (A), (R) రెండూ సరైనవే కానీ (R), (A) కు సరి కాని వివరణ

(C) (A) సరైనదే కానీ (R) సరైనది కాదు

(D) (A) సరైనది కాదు కానీ (R) సరైనది

**26. Assertion (A)** : Due to liberalisation tele-density in India increased from 18.2 percent to 76.8 percent between March 2007 and December 2011.

**Reason (R)** : Tele-density varies across circles and there is significant urban rural divide.

**Codes** :

(A) Both (A) and (R) are true and (R) is the correct explanation for (A)

(B) Both (A) and (R) are true but (R) is not the correct explanation for (A)

(C) (A) is true but (R) is false

(D) (A) is false but (R) is true

**27. Assertion (A)** : The mean of the binomial distribution is np.

**Reason (R)** : The theoretical distribution $p(x) = {}^{n}C_{x} \cdot q^{n-x} \cdot p^{x}$ is called the binomial distribution.

**Codes** :

(A) Both (A) and (R) are true

(B) (A) is true but (R) is false

(C) (A) is false but (R) is true

(D) Both (A) and (R) are false

**26. ప్రతిపాదన (A)** : భారతదేశములో సరళీకరణ ప్రక్రియ వలన టెలీ సాంద్రత 2007 లో 18.2 శాతముండగా అది డిసెంబర్ 2011 నాటికి 76.8 శాతమునకు పెరిగినది

**హేతువు (R)** : వివిధ వర్గాల మధ్య టెలీసాంద్రతలో వ్యత్యాసాలుండటమే కాక గ్రామీణ–పట్టణ ప్రాంతాల మధ్య కూడా టెలి సాంద్రతలో వ్యత్యాసాలున్నాయి

కోడ్స్ :

(A) (A), (R) లు రెండూ సరైనవే (R), (A) కు సరైన వివరణ ఇచ్చుచున్నది

(B) (A), (R) లు రెండూ సరైనవే కానీ (R), (A) కు సరైన వివరణ ఇవ్వలేదు

(C) (A) సరైనదే కానీ (R) తప్పు

(D) (A) తప్పు కానీ (R) సరైనది

**27. ఉద్ఘాటన (A)** : బైనామియల్ విభాజనము యొక్క అంక మధ్యము np

**కారణము (R)** : సిద్ధాంతపరమైన విభాజనము $p(x) = {}^{n}C_{x} \cdot q^{n-x} \cdot p^{x}$ అనునది బైనామియల్ విభాజనము

కోడ్స్ :

(A) (A), (R) రెండూ ఒప్పు

(B) (A) ఒప్పు (R) తప్పు

(C) (A) తప్పు (R) ఒప్పు

(D) (A), (R) రెండూ తప్పు

**Note** : Sequencing Types **(28-35)**

**28.** Arrange the following in the order of their development.

I. Revealed Preference Theory

II. Indifference Curve Analysis

III. Marginal Utility Analysis

IV. Modern Utility Theory

**Codes** :

(A) II, III, I and IV

(B) III, II, I and IV

(C) I, III, II and IV

(D) III, II, IV and I

**29.** Arrange the following in the order of their duration

I. Short period

II. Medium period

III. Market period

IV. Long period

**Codes** :

(A) I, II, III, IV

(B) II, III, IV, I

(C) III, I, II, IV

(D) IV, III, I, II

**28.** దిగువ వానిని అవి రూపొందిన క్రమంలో పొందుపరుచుము **(28-35)**

I. ప్రాధాన్యతా ప్రకటనా సిద్ధాంతము

II. ఉదాసీన వక్రరేఖ విశ్లేషణ

III. ఉపాంత ప్రయోజన విశ్లేషణ

IV. ఆధునిక ప్రయోజన సిద్ధాంతము

కోడ్స్ :

(A) II, III, I మరియు IV

(B) III, II, I మరియు IV

(C) I, III, II మరియు IV

(D) III, II, IV మరియు I

**29.** కాలవ్యవధిననుసరించి దిగువ వానిని క్రమములో నుంచుము

I. స్వల్ప కాలము

II. మాధ్యమిక కాలము

III. మార్కెట్ కాలము

IV. దీర్ఘ కాలము

కోడ్స్ :

(A) I, II, III, IV

(B) II, III, IV, I

(C) III, I, II, IV

(D) IV, III, I, II

30. Arrange the following in chronological order

I. Absolute Income Hypothesis

II. Life Cycle Hypothesis

III. Permanent Income Hypothesis

IV. Relative Income Hypothesis

**Codes** :

(A) I, IV, III, II

(B) II, III, IV, I

(C) III, II, I, IV

(D) IV, I, II, III

31. Arrange the following in correct order

I. Human Development Index

II. Gender Development Index

III. Physical Quality of Life Index

IV. Gender Empowerment Measures

**Codes** :

(A) IV, I, III, II

(B) I, II, IV, III

(C) II, III, I, IV

(D) III, I, II, IV

32. Arrange the following in chronological order

I. Modified Value Added Tax

II. Central Value Added Tax

III. State Value Added Tax

IV. Manufacture Value Added Tax

**Codes** :

(A) I, II, III, IV (B) IV, I, II, III

(C) II, III, IV, I (D) III, IV, I, II

30. ఈ దిగువ సిద్ధాంతాలను అవి ప్రతిపాదింపబడిన కాలక్రమంలో వ్రాయండి

I. నిరపేక్ష ఆదాయ పరికల్పన

II. జీవన చక్ర పరికల్పన

III. శాశ్వత ఆదాయ పరికల్పన

IV. సాపేక్ష ఆదాయ పరికల్పన

కోడ్స్ :

(A) I, IV, III, II (B) II, III, IV, I

(C) III, II, I, IV (D) IV, I, II, III

31. ఈ దిగువ వానిని అవి ఆవిర్భవించిన వరుసలో పేర్కొనుము

I. మానవాభివృద్ధి సూచిక

II. లింగ అభివృద్ధి సూచిక

III. భౌతిక జీవన నాణ్యత సూచిక

IV. లింగ సాధికారతా చర్యలు

కోడ్స్ :

(A) IV, I, III, II (B) I, II, IV, III

(C) II, III, I, IV (D) III, I, II, IV

32. దిగువ పేర్కొనిన వానిని కాలక్రమానుగుణంగా పేర్కొనుము

I. మార్చబడిన విలువ ఆధారిత పన్ను

II. కేంద్ర విలువ ఆధారిత పన్ను

III. రాష్ట్ర విలువ ఆధారిత పన్ను

IV. తయారీ వస్తు విలువ ఆధారిత పన్ను

కోడ్స్ :

(A) I, II, III, IV (B) IV, I, II, III

(C) II, III, IV, I (D) III, IV, I, II

**33.** Arrange the following in chronological order

I. Formation of WTO

II. Uruguay Round

III. Formation of GATT

IV. Formation of UNCTAD

**Codes** :

(A) I, II, IV, III

(B) II, I, III, IV

(C) III, IV, II, I

(D) IV, III, I, II

**34.** Arrange the following in descending order of their weightage in Wholesale Price Index

I. Egg / meat / fish

II. Milk

III. Food grains

IV. Sugar

**Codes** :

(A) IV, I, II, III

(B) I, IV, III, II

(C) II, III, IV, I

(D) III, II, I, IV

**35.** Arrange the following concepts in which they are used in statistical analysis

I. Sampling

II. Data processing

III. Test of hypothesis

IV. Drawing inferences

**Codes** :

(A) I, III, II, IV (B) III, II, I, IV

(C) II, I, III, IV (D) IV, III, I, II

**33.** దిగువ పేర్కొనిన వానిని కాలక్రమానుగుణంగా పేర్కొనుము

I. ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పాటు

II. ఉరుగ్వే సమావేశము

III. గాట్ ఏర్పాటు

IV. అంక్టాడ్ (UNCTAD) ఏర్పాటు

కోడ్స్ :

(A) I, II, IV, III (B) II, I, III, IV

(C) III, IV, II, I (D) IV, III, I, II

**34.** టోకు వర్తక సూచికలను భారితాల ఆధారంగా అవరోహణా క్రమంలో పొందుపరుచుము

I. గ్రుడ్డు / మాంసము / చేప

II. పాలు

III. ఆహార ధాన్యము

IV. పంచదార

కోడ్స్ :

(A) IV, I, II, III (B) I, IV, III, II

(C) II, III, IV, I (D) III, II, I, IV

**35.** గణాంక విశ్లేషణలోని ఉపయోగాన్ని బట్టి క్రింది భావనలను పొందుపరుచుము

I. ప్రతిచయనం

II. దత్తాంశ ప్రక్రియ

III. పరికల్పన పరీక్ష

IV. హేతుబద్ధ నిర్ణయాలను రాబట్టుట

కోడ్స్ :

(A) I, III, II, IV (B) III, II, I, IV

(C) II, I, III, IV (D) IV, III, I, II

**Note :** Match List-I with List-II and select the correct answer from the codes given below.

**36.**

| **List I** | **List II** |
|---|---|
| a. Cardinal utility Theory | 1. Robinson |
| b. Ordinal Utility Theory | 2. Edward Chamberlin |
| c. Monopolistic Competition | 3. J. R. Hicks |
| d. Imperfect Competition | 4. Joan Robinson |
| | 5. Marshall |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 3 | 4 | 5 | 2 |
| (B) | 5 | 3 | 4 | 2 |
| (C) | 5 | 3 | 2 | 4 |
| (D) | 1 | 3 | 2 | 5 |

**37.** Which of the following pairs is correctly matched ?

(A) Perishable goods – Sugar

(B) Public goods – Refrigerator

(C) Private goods – Street lights

(D) Free good – Air

నోట్ : రెండు జాబితాలలో వివిధ అంశాలు ఇవ్వబడ్డాయి, మొదటి జాబితాలోని అంశాలను రెండో జాబితాలోని దానితో జతపరచుము

**36.**

| **జాబితా I** | **జాబితా II** |
|---|---|
| a. కార్డినల్ ప్రయోజన సిద్ధాంతము | 1. రాబిన్సన్ |
| b. ఆర్డినల్ ప్రయోజన సిద్ధాంతము | 2. ఎడ్వర్డ్ బాంబర్లిన్ |
| c. ఏకస్వామ్య పోటీ మార్కెట్ | 3. జె.ఆర్. హిక్స్ |
| d. అసంపూర్ణ పోటీ మార్కెట్ | 4. జాన్ రాబిన్‌సన్ |
| | 5. మార్షల్ |

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 3 | 4 | 5 | 2 |
| (B) | 5 | 3 | 4 | 2 |
| (C) | 5 | 3 | 2 | 4 |
| (D) | 1 | 3 | 2 | 5 |

**37.** క్రింది వాటిలోని జంట అంశాలలో సమముగా జతపరచబడిన దానిని గుర్తించుము

(A) నశ్వర వస్తువులు – పంచదార

(B) ప్రజోపయోగ వస్తువులు – రిఫ్రిజిరేటర్

(C) ప్రైవేటు వస్తువులు – వీధి దీపాలు

(D) ఉచిత వస్తువులు – గాలి

**38.** **List I** **List II**

a. Law of Markets — 1. Fisher

b. Quantity Theory of Money — 2. R. F. Khan

c. Employment Multiplier — 3. J. M. Keynes

d. Investment Multiplier — 4. J. B. Say

**Codes** :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 4 | 1 | 3 | 2 |
| (B) | 1 | 3 | 2 | 4 |
| (C) | 4 | 1 | 2 | 3 |
| (D) | 3 | 1 | 4 | 2 |

**39.** Which one of the following pairs is correctly matched ?

| | **Concepts** | | **Economists** |
|---|---|---|---|
| (A) | Effective Demand | – | A. W. Philips |
| (B) | Risk and Uncertainty | – | Milton Friedman |
| (C) | Laissez-faire | – | Keynes |
| (D) | Demand Shift Inflation | – | Charles Schultz |

**38.** క్రింది వానిని జతపరుచుము

**జాబితా I** **జాబితా II**

a. మార్కెట్ సూత్రము — 1. ఫిషర్

b. ద్రవ్యరాశి సిద్ధాంతము — 2. ఆర్.ఎఫ్. ఖాన్

c. ఉద్యోగితా గుణకము — 3. జె.యమ్. కీన్స్

d. పెట్టుబడి గుణకము — 4. జె.బి. సే

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 4 | 1 | 3 | 2 |
| (B) | 1 | 3 | 2 | 4 |
| (C) | 4 | 1 | 2 | 3 |
| (D) | 3 | 1 | 4 | 2 |

**39.** దిగువ ఇవ్వబడిన జంట అంశాలను సమముగా జతపరచబడిన దానిని గుర్తించుము

| | **భావనలు** | | **అర్థశాస్త్ర వేత్తలు** |
|---|---|---|---|
| (A) | సార్థక డిమాండ్ | – | ఎ.డబ్ల్యు. ఫిలిప్స్ |
| (B) | నష్టభయము, అనిశ్చితస్థితి | – | మిల్టన్ ఫ్రీడమన్ |
| (C) | ఆర్థిక స్వేచ్ఛా విధానము | – | కీన్స్ |
| (D) | డిమాండ్ బదలాయింపు ద్రవ్యోల్బణము | – | చార్లెస్ షుల్జ్ |

40. **List I** — **List II**

| | List I | | List II |
|---|---|---|---|
| a. | Shadow prices | 1. | Gunnar Myrdal |
| b. | Rolling plan | 2. | De-Gule |
| c. | X-efficiency | 3. | Leibenstein |
| d. | Indicative planning | 4. | J. Tinbergen |

**Codes** :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 2 | 3 |
| (B) | 4 | 1 | 3 | 2 |
| (C) | 3 | 2 | 1 | 4 |
| (D) | 2 | 3 | 4 | 1 |

41.

| | List I<br>Name of the Committee | | List II<br>Name of the Chairman |
|---|---|---|---|
| a. | The Taxation Enquiry Commission 1953-54 | 1. | L. K. Jha |
| b. | Indirect Taxation Enquiry Committee 1977 | 2. | K. N. Raj |
| c. | Committee on Taxation of Agricultural Wealth and Income | 3. | John Mathaiah |
| d. | Direct Taxes Enquiry Committee | 4. | R. J. Chelliah |
| | | 5. | K. N. Wanchoo |

**Codes** :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 2 | 3 | 1 | 4 |
| (B) | 3 | 1 | 2 | 5 |
| (C) | 4 | 3 | 2 | 1 |
| (D) | 5 | 4 | 3 | 2 |

40.

| | జాబితా I | | జాబితా II |
|---|---|---|---|
| a. | ఛాయా ధరలు | 1. | గున్నార్ మిర్డల్ |
| b. | నిరంతర ప్రణాళిక | 2. | డిఇ-గులె |
| c. | X-సామర్థ్యము | 3. | లైబెన్‌స్టైన్ |
| d. | సూచీ ప్రణాళిక | 4. | జె. టిన్బెర్గన్ |

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 2 | 3 |
| (B) | 4 | 1 | 3 | 2 |
| (C) | 3 | 2 | 1 | 4 |
| (D) | 2 | 3 | 4 | 1 |

41.

| | జాబితా I<br>కమిటీ పేరు | | జాబితా II<br>ఛైర్మన్ పేరు |
|---|---|---|---|
| a. | పన్నుల విచారణా సంఘం 1953-54 | 1. | ఎల్.కె. జా |
| b. | పరోక్ష పన్నుల విచారణా కమిటీ 1977 | 2. | కె.ఎన్.రాజ్ |
| c. | వ్యవసాయ సంపద మరియు ఆదాయాల కమిటీ | 3. | జాన్ మాతయ్య |
| d. | ప్రత్యక్ష పన్నుల విచారణా కమిటీ | 4. | ఆర్.జె. చెల్లయ్య |
| | | 5. | కె.ఎన్. వాంఛూ |

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 2 | 3 | 1 | 4 |
| (B) | 3 | 1 | 2 | 5 |
| (C) | 4 | 3 | 2 | 1 |
| (D) | 5 | 4 | 3 | 2 |

42.

| List I | List II |
|---|---|
| a. Free trade area | 1. No restriction on trade and factor movement |
| b. Customs union | 2. Trade is free and no customs duties |
| c. Common market | 3. No customs duties, common duty on non-members |
| d. Economic union | 4. Advanced stage of integration |

**Codes** :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 2 | 1 | 3 | 4 |
| (B) | 3 | 2 | 4 | 1 |
| (C) | 2 | 3 | 1 | 4 |
| (D) | 1 | 3 | 4 | 2 |

42.

| జాబితా I | జాబితా II |
|---|---|
| a. స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతము | 1. వాణిజ్యము ఉత్పత్తి కారకాల గమనము పై ఆంక్షలు లేకుండుట |
| b. కస్టమ్స్ యూనియన్ | 2. స్వేచ్ఛా వాణిజ్యము ఉండి కస్టమ్స్ సుంకాలు ఉండవు |
| c. ఉమ్మడిమార్కెట్ | 3. కస్టమ్స్ సుంకాలుండవు, ఇతర సభ్యుల పై ఏకీకృత డ్యూటీలు ఉండును |
| d. ఆర్థిక యూనియన్ | 4. ఏకీకరణ ప్రక్రియలో అత్యున్నతం |

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 2 | 1 | 3 | 4 |
| (B) | 3 | 2 | 4 | 1 |
| (C) | 2 | 3 | 1 | 4 |
| (D) | 1 | 3 | 4 | 2 |

43. The following table gives the Central Government Expenditure on Social Services during 2011-12.

| List I (Items) | List II (% of total social services expenditure) |
|---|---|
| a. Education, Sports, Youth Affairs | 1. 4.63 |
| b. Health and Family Welfare | 2. 2.15 |
| c. Water Supply and Housing | 3. 2.10 |
| d. Information and Broadcasting | 4. 0.20 |

**Codes** :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 3 | 2 | 1 | 4 |
| (C) | 2 | 3 | 1 | 4 |
| (D) | 4 | 1 | 2 | 3 |

43. ఈ దిగువ పట్టిక సాంఘిక సేవల పై భారత ప్రభుత్వం 2011-12 సం॥లో చేయబడిన వ్యయము ఇవ్వబడినది. వివిధ వ్యయాలను సమముగా జతపరుచుము

| జాబితా I (అంశాలు) | జాబితా II (మొత్తం సాంఘిక వ్యయంలో దాని శాతము) |
|---|---|
| a. విద్య, ఆటలు, యువజన సేవలు | 1. 4.63 |
| b. ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమము | 2. 2.15 |
| c. నీటి సరఫరా మరియు గృహ నిర్మాణము | 3. 2.10 |
| d. సమాచార మరియు ప్రసారాలు | 4. 0.20 |

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 3 | 2 | 1 | 4 |
| (C) | 2 | 3 | 1 | 4 |
| (D) | 4 | 1 | 2 | 3 |

**44.** 

| **List I** | **List II** |
|---|---|
| a. Averaging time and rate | 1. Mode |
| b. Averaging rate of growth | 2. Median |
| c. Middle item | 3. Geometric Mean |
| d. Most repeated item | 4. Harmonic Mean |
| | 5. Arithmetic Mean |

**Codes** :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 2 | 1 | 4 | 3 |
| (B) | 5 | 2 | 3 | 4 |
| (C) | 4 | 3 | 2 | 1 |
| (D) | 3 | 4 | 5 | 2 |

**45. Assertion (A)** : The variance of a distribution is always positive.

**Reason (R)** : The variance is the average of the squared deviations from the mean.

**Codes** :

(A) (A) and (R) are true but (R) is not the correct explanation for (A)

(B) (A) and (R) are true but (R) is the correct explanation for (A)

(C) (A) is true but (R) is false

(D) (A) is false but (R) is true

**46.** Which State has the largest coastal area in India ?

(A) Andhra Pradesh (B) Tamil Nadu

(C) Kerala (D) Maharashtra

**44.**

| **జాబితా I** | **జాబితా II** |
|---|---|
| a. కాలము, రేటుల సగటు | 1. బాహుళకము |
| b. పెరుగదల రేటుల సగటు | 2. మధ్యగతము |
| c. మధ్య అంశము | 3. గుణ మధ్యమము |
| d. ఎక్కువ పునరావృతమైన అంశము | 4. హర మధ్యమము |
| | 5. అంక మధ్యమము |

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 2 | 1 | 4 | 3 |
| (B) | 5 | 2 | 3 | 4 |
| (C) | 4 | 3 | 2 | 1 |
| (D) | 3 | 4 | 5 | 2 |

**45.** ప్రతిపాదన **(A)** : విభాజనము యొక్క విచరణము ఎల్లప్పుడూ ధనాత్మకము

హేతువు **(R)** : విచరణము అంకమధ్యమము నుండి వచ్చిన విచలనాల వర్గాల సగటు

కోడ్స్ :

(A) (A), (R) లు ఒప్పు, కాని (A) కు (R) సరికాని వివరణ

(B) (A), (R) లు ఒప్పు (A) కు (R) సరియైన వివరణ

(C) (A) ఒప్పు, కాని (R) తప్పు

(D) (A) తప్పు, కాని (R) ఒప్పు

**46.** దిగువ రాష్ట్రాలలో ఏరాష్ట్రం ఎక్కువ సముద్ర తీరము కల్గి ఉన్నది

(A) ఆంధ్రప్రదేశ్

(B) తమిళనాడు

(C) కేరళ

(D) మహారాష్ట్ర

Read the essay given below and answer questions from **47** to **50** based on your understanding of the passage :

Parallel to pauperization in the rural sector, air and water pollution from urban economic activities is a cause of environmental degradation in developing economies. The problems of pollution due to such factors as emission of noxious gas and water from factories, and piles of waste from urban households are universal, but often more serious in developing countries. It is important to recognize that environmental pollution from these sources tends to progress faster in developing than in developed economies.

Advanced economies have reached a stage at which the weight of economic activities shifts from the industrial to the service sectors in response to economic growth, so that consumption of energy as the basic source of pollution grows slower than growth in national income. Moreover, people in the high-income economies have high preference for environmental amenity relative to present consumption. Therefore, they are more prone to accept environmental regulations and taxation at the expense of their present income.

In contrast, in the early phase of industrialization, the share of industry in domestic income expands, resulting in increases in energy consumption faster than growth in national product. This tendency is often exacerbated by the policy bias to promote heavy and chemical industries from the early stage of development. Since anti-pollution regulations are usually weak in developing economies, increased energy consumption in the industrial sector tends to swell emission of noxious gas and water. Moreover, as many developing economies entered the era of motorization before railway networks were established, the density of automobiles has been high relative to their income levels, resulting in extreme city transportation congestion and serious air pollution.

**ఈ దిగువ నివ్వబడిన వ్యాసమును చదివిన తదుపరి 47 నుండి 50 వరకు గల ప్రశ్నలకు వ్యాసములో అంతర్గతముగానున్న వాని అర్థము చేసుకొని సమాధానములు ఇవ్వుము.**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో గ్రామీణ రంగం వెనుకబడియుండుట వలన మరియు పట్టణాలలో నెలకొని ఉన్న వాయు మరియు నీటి కాలుష్యము మున్నగు అంశాలన్నీ పర్యావరణ పరిస్థితులలో క్షీణించుటకు కారణమగుచున్నవి. కాలుష్య సమస్య ప్రధానంగా పరిశ్రమలనుండి విడుదల చేయబడే విషపూరిత వాయువుల వలన నీటి వలన, నగరాలలోని కుటుంబీకులు ఇళ్ల నుండి పారవేసే ఘన వ్యర్థ పదార్థాలు ఎక్కువ కాలుష్య కారణాలుగా అన్ని దేశాలలో కన్పిస్తున్నప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ అంశాలు ఎక్కువ కాలుష్యాన్ని కలిగించి పర్యావరణ అసంతులితకు కారణంగా చెప్పవచ్చును. ఈ పేర్కొనబడిన కాలుష్యానికి కారణభూతమైన అంశాల ప్రభావం అభివృద్ధి చెందిన దేశాలలో కన్నా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కువగా ప్రభావాన్ని చూపుతున్నాయని పేర్కొనవచ్చును.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో పారిశ్రామికీకరణ ప్రక్రియ పూర్తి కాబడి అవి సేవారంగం వైపు దృక్పథాన్ని మార్చుకొనుట వలన అధిక ఇంధన వాడకం వలన కలిగే కాలుష్య రేటు జాతీయాదాయ వృద్ధిరేటు కన్న తక్కువగా నమోదు కాబడుతున్నది. అంతేకాక అభివృద్ధి చెందిన దేశంలో ప్రజలు ప్రస్తుత వినియోగం కన్నా పర్యావరణ అంశాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాయి. ఆ కారణంగా అవి పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నియమ, నిబంధనలను అనుసరిస్తూ వారి వర్తమాన ఆదాయంలో ఎక్కువ భాగాన్ని పన్నులు చెల్లించుటకు సంసిద్ధతను వ్యక్తపరుస్తున్నారు.

పైన తెలిపిన దానికి భిన్నంగా అభివృద్ధి తొలి దశలలో పారిశ్రామికీకరణ కొరకు ఎక్కువ ఇంధనాన్ని వినియోగించుట వలన జాతీయాదాయ వృద్ధిరేటుకన్నా కాలుష్య వృద్ధిరేటు ఎక్కువ ఉండుట గమనింపవచ్చును. తొలి పారిశ్రామిక దశలలో భారీ మరియు రసాయన పరిశ్రమలు ఎక్కువ ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలలో కాలుష్య నియంత్రణ చర్యలు వాని అమలు తీరు చాలా బలహీనముగా ఉండుటను గమనించవచ్చును. అభివృద్ధి చెందుతున్న దేశాలలో వృద్ధి చెందుతున్న పరిశ్రమల నుండి ఎక్కువ విషపూరిత వాయువులు, కాలుష్యనీరు ఎక్కువ కాలుష్యాన్ని కలుగచేస్తున్నాయి. అంతే కాక చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెరుగుతున్న యాంత్రీకరణ, ఎక్కువ వాహనాల వినియోగము, వివిధ రకాల మోటారు వాహనాలు, ఇతర సాధనాల సంఖ్య పెరుగుదల రవాణా వ్యవస్థను అస్తవ్యస్తంకావించుటే కాక అధికమైన వాయు కాలుష్యానికి దారితీస్తున్నాయి.

47. Which of the following is not a factor of urban pollution ?

(A) Noxious gases (B) Waste water

(C) Deforestation (D) Solid waste

48. Which one of the following is not a reason for reduction of pollution in developed countries ?

(A) Shifting to small and medium industries

(B) Shifting to service sector

(C) Strict environmental regulations and taxation

(D) High preference for environmental quality

49. Developing countries are suffering from high level of pollution due to

(A) Lack of strict implementation of environmental regulations

(B) Increased energy consumption by industries

(C) More automobiles

(D) All the above

50. People in developed economies prefer

(A) More Present Consumption

(B) More Present Income

(C) Better Environmental Quality

(D) Less Taxation

47. దిగువ వానిలో ఏది పట్టణ కాలుష్యాన్ని కలిగించని కారకము

(A) విషపూరిత వాయువులు

(B) వృథా కాబడే నీరు

(C) అడవుల నిర్మూలన

(D) ఘన వ్యర్థ పదార్థాలు

48. అభివృద్ధి చెందిన దేశాలలో కాలుష్యాన్ని తగ్గించుటకు కారణము కానిది క్రింది వాటిలో ఏది ?

(A) చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు మారుట

(B) సేవా రంగానికి మారుట

(C) కఠినమైన పర్యావరణ నియంత్రణలు మరియు పన్నులు

(D) పర్యావరణ నాణ్యతకు అధిక ప్రాధాన్యత

49. అభివృద్ధి చెందుతున్న దేశాలు అధిక స్థాయి కాలుష్యాన్ని కలిగియుండుటకు కారణము

(A) పర్యావరణ నియంత్రణ విధానాలను ఖచ్చితముగా అమలు చేయలేకపోవుట

(B) పరిశ్రమలచే ఎక్కువ ఇంధన వినియోగము

(C) మోటారు వాహనాలు పెరుగుట

(D) పైన పేర్కొన్న వన్నీ

50. అభివృద్ధి చెందిన దేశాలలోని ప్రజలు దిగువవానిలో దేనికి ప్రాధాన్యత ఇస్తారు

(A) ఎక్కువ వర్తమాన వినియోగానికి

(B) ఎక్కువ ప్రస్తుత ఆదాయానికి

(C) అధిక పర్యావరణపరమైన నాణ్యత

(D) తక్కువ పన్నులు

## Space for Rough Work